

ఎమ్మెల్యే అరూరికి తీర్మానం కాపీ అందజేస్తున్న కొంకపాక ముదిరాజ్‌లు

## బీఆర్ఎస్ అభ్యర్థికి ముదిరాజ్‌ల మద్దతు

పర్వతగిరి/ఐనవోలు, నవంబర్ 19: బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్‌కు కుల సంఘాల మద్దతు రోజురోజుకూ పెరుగుతోంది. పర్వతగిరి మండలం కొంకపాక ముదిరాజ్ కులస్తులు, గ్రేటర్ వరంగల్‌లోని 44వ డివిజన్ పరిధి ఐనవోలు మండలం సింగారం గ్రామానికి చెందిన సింగారం గ్రామానికి చెందిన ముదిరాజ్ యువత ఆదివారం సంపూర్ణ మద్దతు తెలిపారు. కొకపాక ముదిరాజ్‌లు హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లోని ఎమ్మెల్యే స్వగృహంలో అరూరిని కలిసి మద్దతు ప్రకటించారు. ఆయనకు ఏకగ్రీవ మద్దతు తీర్మాన పత్రం అందించారు. అరూరి అత్యధిక మెజారిటీతో మూడోసారి విజయం సాధిస్తారని తెలిపారు. నియోజకవర్గ ఇన్‌చార్జి కర్నీళ్ల బాబురావు, గ్రామ ఎన్నికల ఇన్‌చార్జి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బోయినపెల్లి యుగేంధర్‌రావు, ఎంపీటీసీ కర్నీళ్ల మోహన్‌రావు, సర్పంచ్ వర్కాల రమేశ్, పార్టీ గ్రామ అధ్యక్షుడు వివేక్, బొక్కల బాబు, సుధాకర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దుర్గయ్య పాల్గొన్నారు. 44వ డివిజన్ ముదిరాజ్ యూత్ గౌరవ అధ్యక్షుడు ముత్యాల నాగరాజు సింగారం గ్రామ ముదిరాజ్ యువత ఆదివారం బైక్ ర్యాలీగా వచ్చి ఐనవోలు మండల కేంద్రంలోని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావును కలిసి అరూరికి మద్దతు ప్రకటించారు. అరూరికి మద్దుతుగా ముందుకు వచ్చినందుకు మార్నేని కృతజ్ఞతలు తెలిపారు. కాగితపు వెంకటేశ్వర్లు, సోనబోయిన సతీశ్ పాల్గొన్నారు.



ఐనవోలులో మార్నేనిని కలిసి అరూరికి మద్దతు తెలుపుతున్న సింగారం గ్రామ ముదిరాజ్ యువత

## వాల్మీకి బోయ సంఘం మద్దతు

కాశీబుగ్గ, నవంబర్ 19: బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్‌కు ఎనుమాములలోని వాల్మీకి బోయ సంక్షేమ సంఘం ఆదివారం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఎనుమాములలో అరూరి సమక్షంలో పెనుకుల సాంబయ్యతోపాటు సంఘ సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అరూరి మాట్లాడుతూ కేసీఆర్ సర్కారు చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో నిగ్గుల ఐలయ్య, పెనుకుల రాజు, రామచందర్, సదానందం, సమ్మయ్య, రవి, మొగిలి, కుమారస్వామి, రాద, ఉపేంద్ర ఉన్నారు.



సాంబయ్యకు గులాబీ కండువా కప్పుతున్న అరూరి రమేశ్

## ‘అరూరి’ హ్యాట్రిక్ సాధించాలని పూజలు

కాశీబుగ్గ, నవంబర్ 19: వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ భారీ మెజార్టీతో గెలుపొంది హ్యాట్రిక్ సాధించాలని వరంగల్ పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ జన్ను రాజయ్య అన్నారు. ఆదివారం మేడారం చేరుకొని సమ్మక్క, సారలమ్మకు పూజలు చేసి అమ్మవారి దీవెనలతో గెలుపొందాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అరూరి రమేశ్ విలీన గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ సర్కారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి అరూరి రమేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు లింగం సాంబమూర్తి, జన్ను సారంగపాణి, పూర్ణచందర్, కుమ్మరి ప్రభాకర్ ఎలగొండ ప్రతాపు, కిట్టు, జన్ను రమేశ్, డాన్ రాజు పాల్గొన్నారు.



సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద పూజలు చేస్తున్న జన్ను రాజయ్య

# కారు గుర్తుకు ఓటు వేస్తేనే.. కావాల్సినంత అభివృద్ధి

- అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూడాలి
- కాంగ్రెస్ పాలనలో వెనుకబడిన తెలంగాణ
- ఆ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి
- వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్
- 14వ డివిజన్‌లో ఇంటింటా ఎన్నికల ప్రచారం
- బతుకమ్మలు, మంగళ హారతులతో ఘన స్వాగతం



బాలాజీనగర్‌లో అరూరి రమేశ్‌ను గజమాలతో సత్కరిస్తున్న నాయకులు



బాలాజీనగర్‌లో మాట్లాడుతున్న అరూరి రమేశ్

కాశీబుగ్గ, నవంబర్ 19: కారు గుర్తుకు ఓటు వేస్తేనే కావాల్సినంత అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. ఆదివారం 14వ డివిజన్‌లోని ఎనుమాముల, ఎస్ఆర్‌నగర్, బాలాజీనగర్, సుందరయ్యనగర్, ఎన్టీఆర్‌నగర్, కారల్‌మార్క్స్‌కాలనీ, రెడ్డిపాలెంతోపాటు పలు కాలనీల్లో ఆయన ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. స్థానిక మహిళలు బతుకమ్మలు, మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. డప్పుచప్పుళ్లు, కోలాటాలతో నృత్యాలు చేశారు. బాలాజీనగర్ జంక్షన్‌లో అరూరికి హైడ్రాతో గజమాల వేసి స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ 14వ డివిజన్‌లోని పలు కాలనీల్లో చేసిన అభివృద్ధిని చూసి కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఆదరించాలని కోరారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీలకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. ప్రజలు వాటిని నమ్మి మోసపోవద్దన్నారు. గతంలో పాలించిన తెలంగాణను అన్ని విధాలా వెనుబడేలా చేసిందన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో కాంగ్రెస్ సర్కారు పూర్తిగా విఫలమైందన్నారు. ఆచరణకు సాధ్యం కానీ హామీలతో ఓట్లు దండుకోవాలని చూస్తున్న కాంగ్రెస్‌కు డిపాజిట్లు కూడా రాకుండా ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని కోరారు. బాధ్యతాయుతమైన బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోతోనే ప్రజలకు పూర్తి భరోసా అని చెప్పారు. మన సమస్యలను మనమైతేనే పరిష్కరించుకోగలుగుతామని, కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయాలని కోరారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే వ్యక్తినే ఆదరించి కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. రాష్ట్రంలోనే వర్ధన్నపేటను అన్ని విధాలా అభివృద్ధి చేసి పలువురికి ఆదర్శంగా నిలుస్తానని చెప్పారు. రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎల్లావుల లలితాకుమార్ యాదవ్, కార్పొరేటర్ తూర్పాటి సులోచనా సారయ్య, మాజీ కార్పొరేటర్ వీర భిక్షపతి, డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహా, నాయకులు కేతిరి రాజశేఖర్, పత్రి సుభాష్, గంధం గోవింద్, పత్రి రాజపోషాలు, పస్తం నర్సింగం, యాదగిరి, తూర్పాటి సంపత్, పత్రి గంగ్రాతి భాస్కర్, జంగం రాజు, పసులాది మల్లయ్య, మచ్చర్ల స్టాలిన్, పెనుకుల సాంబయ్య, బండ్ల సురేందర్, ఈర్ల రాజేందర్, పిట్ట నగేశ్, కొత్తపెల్లి యాదగిరి, నాగరాజు, భూక్య శంకర్‌నాయక్, మోత్కూరి రాజమౌళి పాల్గొన్నారు.

## ఉద్యమ పార్టీ అనుబంధాన్ని విడదీయలేరు

**సొంత గూటికి కార్పొరేటర్ సులోచనా, సారయ్య దంపతులు**

**గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన అరూరి**

కాశీబుగ్గ: ఉద్యమ పార్టీ బీఆర్ఎస్‌తో అనుబంధాన్ని విడదీయలేరని పార్టీ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. నగరంలోని 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన, మాజీ జడ్పీటీసీ సారయ్య దంపతులు సొంత గూటికి చేరారు. ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి వర్ధన్నపేట అభ్యర్థి అరూరి రమేశ్ గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాయమాటలతో బీఆర్ఎస్ కుటుంబాన్ని విడగొట్టాలని చూస్తోందన్నారు. ఆ పార్టీ నీచ రాజకీయాలకు చరమగీతం పాడేరోజు దగ్గర పడిందన్నారు. బీఆర్ఎస్ నాయకులను ప్రలోభాలకు గురిచేసి, మాయమాటలు చెబుతున్నారని అన్నారు. ఉద్యమ అనుబంధంతో పెనవేసుకున్న బంధాన్ని అంతతొందరగా విడదీయలేరన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో ఓటుతో సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.



కార్పొరేటర్ సులోచన, సారయ్య దంపతులకు గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న అరూరి

## ‘అరూరి’ గెలుపు కోసం విస్తృత ప్రచారం

వర్ధన్నపేట, నవంబర్ 19: బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపు కోసం వర్ధన్నపేట పట్టణంలో పార్టీ శ్రేణులు ఆదివారం విస్తృతంగా ప్రచారం చేశారు. పట్టణంలోని 8వ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అరూరి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.160 కోట్ల నిధులను మంజూరు చేయించి అభివృద్ధి చేసిన తీరును ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లోనూ నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలంటే అరూరి మరోసారి గెలిపించాలని కోరారు. దమ్మన్నపేట, ఇల్లంద, ల్యాబర్తి, కట్ర్యాల, ఉప్పరపల్లి, నల్లబెల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

### బైరాన్‌పల్లి, పెంబర్తిలో..

హసన్‌పర్తి: మండలంలోని బైరాన్‌పల్లి, పెంబర్తిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపు కోసం గ్రామ అధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, కోయ్యడ గోపి ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి అరూరిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎంపీపీ సునీత, జడ్పీటీసీ సునీత, పార్టీ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్, మాజీ జడ్పీటీసీ సుభాశ్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు భగవార్‌రెడ్డి, సర్పంచ్ కుందూరు సాంబారెడ్డి, ఎంపీటీసీలు మంజులా కుమార్, కొయ్యడ దీపిక, సారయ్య, పాక్స్ వైస్ చైర్మన్ జయశంకర్, రాజేందర్, శివకుమార్ పాల్కొన్నారు.



హసన్‌పర్తి: పెంబర్తిలో బీఆర్ఎస్ ప్రచారం

### పర్వతగిరిలో..

పర్వతగిరి: మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపు కోరుతూ ప్రచారం చేశారు. సర్పంచ్ చింతపట్ల మాలతీ సోమేశ్వర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్, జూలపెల్లి దేవేందర్‌రావు, ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్ధన్ గౌడ్, పార్టీ గ్రామ అధ్యక్షులు మేరుగు వేంకటేశ్వర్లు, సముద్రాల రాజన్న, బూత్ కన్వీనర్లు, 100 ఓట్ల ఇన్‌చార్జిలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వర్ధన్నపేట: వర్ధన్నపేట పట్టణంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు



పర్వతగిరి: పర్వతగిరిలో ప్రచారం చేస్తున్న కుమార్‌గౌడ్